ఘాట్‌రోడ్డుకు లైన్ క్లియర్

ఇసుకకొండ (బాబాజీ కొండ)పై వెలసిన రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయానికి వెళ్లేందుకు ఇప్పటి వరకు భక్తులు ఇబ్బంది పడేవారు. కేజీహెచ్ మార్చురీ మీదుగా సత్య దేవుని దర్శనానికి వెళ్లే భక్తులు ఆ దారిలో రాక పోకలు సాగించేందుకు అవస్థ పడేవారు. అలాగే ఏవీఎన్ కళాశాల వైపు ఉన్న ఏఎంసీ గేట్ కూడా కొంత ఇబ్బందిగా ఉండేది. ఇటు వంటి ఇబ్బందుల నుంచి భక్తులకు ఉపశమనం కలగనుంది. ఇప్పుడు స్వామి ఆలయానికి చేరు కోవటానికి అనువైన ఘాట్‌రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు తొలగాయి. ఇక భక్తులు నేరుగా స్వామి సన్నిధికి చేరుకునేందుకు మార్గం సుగమం కానుంది.

- ఇక సులువుగా బాబాజీకొండకు చేరుకోవచ్చు
- అడ్డంకిగా ఉన్న నిర్మాణాల తొలగింపుతో సమస్యకు చెక్
- సంతోషం వ్యక్తం చేస్తున్న భక్తులు



బాబాజీకొండకు వెళ్లే ఘాట్‌రోడ్డు

దాబాగార్డెన్స్ : నిత్యం ఒత్తిడి ఎదుర్కొనే వారు మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మిక కేంద్రాలు.. ఆల యాలకు వెళ్తుంటారు. కొద్ది సేపు ఆలయంలో గడిపి.. తిరిగి వారి వారి విధుల్లో నిమగ్నమవుతుం టారు. మానసిక ప్రశాంతత కోసమే కాక.. దేవుని ఆలయాలకు వెళ్లడం చాలా మంది భక్తులకు అల వాటు. ఆలయానికి వెళ్లే భక్తులు ప్రశాంతతో పాటు ఆహ్లాదం కోరుకుంటారు. కొద్ది రోజుల్లో నగరంలోని ఇసుకకొండపై వెలసిన రమా సహిత సత్యనారా యణ స్వామి ఆలయానికి ప్రశాంతతో పాటు ఆహ్లా దకర వాతావరణం చేకూరనుంది.

వివరాల్లోకి వెళ్తే.. అన్నవరం సత్యదేవుని అంతటి ప్రాధాన్యత సంతరించుకున్నది ఇసుకకొండ (బాబాజీ కొండ)పై వెలసిన రమా సహిత సత్యనా రాయణ స్వామి ఆలయం. ఈ దేవాలయానికి జిల్లా నలుమూలల నుంచే కాక ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అనేక మంది భక్తులు వస్తుంటారు. ప్రత్యేకంగా పౌర్ణమి రోజున వేలాది మంది భక్తులు తరలి వస్తుం



ఘాట్‌రోడ్డుకు అడ్డంకిగా ఉన్న నిర్మాణాలు తొలగించిన దృశ్యం

టారు. ఇంతటి ప్రాచుర్యం పొందిన సత్యదేవుని ఆలయానికి వెళ్లేందుకు సరైన మార్గం లేక భక్తులు అవస్థలు పడేవారు. దాదాపు రెండేళ్లకు పైగా సాగిన ఘాట్‌రోడ్డు పనులు అనివార్య కారణాల వల్ల ఏడాది కాలంగా నిలిచిపోయాయి. జగదాంబ జం క్షన్ నుంచి పాతపోస్టాఫీస్ రాణిబొమ్మ వరకు రోడ్డు విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. దీనిలో భాగంగానే ఇసుకకొండ ఘాట్‌రోడ్డుకు ఇంత వరకు పూర్ణామార్కెట్ దయారామ్ స్వీట్ స్టాల్ వద్ద అడ్డం కిగా ఉన్న నిర్మాణాలు తొలగించారు. కేవలం 25 నుంచి 50 మీటర్ల ఘాట్‌రోడ్డు పనులు ఏడాది కాలం గా నిలిచిపోయాయి. ప్రస్తుతం ఇక్కడి నిర్మాణాలు తొలగించడంతో ఘాట్‌రోడ్డు పనులకు లైన్ క్లియర్ అయినట్టయింది.

అసాంఘిక కార్యక్రమాలకు చెక్..

సాయంత్రం 5 గంటలైతే చాలు.. ఓ వైపు మం దుబాబులు.. మరోవైపు ప్రేమికుల జంటలు. వెరసి



నిలిచిపోయిన ఘాట్‌రోడ్డు పనులు

అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా సత్యదేవుని ఘాట్‌రోడ్డు ఉండేది. ప్రస్తుతం ఘాట్‌రోడ్డుకు లైన్ క్లియర్ కావడంతో అసాంఘిక కార్యక్రమాలకు ఇక నుంచి చెక్ పడనుంది.

ఇక కష్టాలు తీరినట్టే..

ఘాట్‌రోడ్డు పనులు పూర్తయి రోడ్డు అందుబాటు లోకి వస్తే నిత్యం వాహనాల రాకపోకలు సాగు తాయి. ఇదిలా ఉండగా కేజీహెచ్ మార్చురీ మీదుగా సత్యదేవుని దర్శనానికి వెళ్లే భక్తులు ఎన్నో ఇబ్బం దులు పడేవారు. అలాగే ఏవీఎన్ కళాశాల వైపు ఉన్న ఏఎంసీ గేట్ కూడా కొంత ఇబ్బందిగా ఉండేది. ఇటువంటి ఇబ్బందుల నుంచి భక్తులకు ఉపశమనం కలగనుంది. ఇదిలా ఉండగా ఘాట్‌రోడ్డు పనులపై ఇటీవల ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, స్థానిక కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్ పలువురు జీవీ ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

కనకమహాలక్ష్మికి సహస్ర తులసి పూజ

దాబాగార్డెన్స్ : కనకమహాలక్ష్మి ఆలయంలో గురు వారం ఘనంగా సహస్ర తులసిపూజ నిర్వహిం చారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ప్రతి గురువారం నిర్వహించే సహస్ర తులసిపూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,500 చెల్లించి పూజలో పాల్గొనవచ్చు. అలాగే అమ్మవారి త్రికాల పంచామృతాభిషేక సేవలో 32 మంది ఉభ యదాతలు పాల్గొన్నారు. ఈ సేవలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,000 చెల్లించి పాల్గొనవచ్చు. పరోక్ష పద్ధతిలో పూజ పాల్గొనాలనే ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్త రోడ్డు, అకౌంట్ నంబరు 060810011006691, ఐఎఫ్ఎస్‌సి కోడ్ యూబీఐఎన్ 0806081లో పూజా రుసుం చెల్లించవచ్చు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు సత్యరూపవాణి, బి. అనురాధ, సుబ్రహ్మణ్యం, ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు ముద్దాడ రమణ, ఆలయ సిబ్బంది



సహస్ర తులసి పూజలో సిరులతల్లి

పాల్గొన్నారు.

24 నుంచి పవిత్రోత్సవాలు..

అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 24 నుంచి 27 వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో కె. శిరీష తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 26 ఉదయం 9 నుంచి 27 ఉదయం 11 గం టల వరకు అంతరాలయ దర్శనాలు, పంచామృ తాభిషేక సేవలు నిలుపుదల చేయనున్నట్టు ఈవో పేర్కొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలతో ప్రమాదాలకు చెక్

దాబాగార్డెన్స్ : ఏవీఎన్ కళాశాలలో గురువారం ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు డీసీపీ (ట్రాఫిక్) జి. శ్రీనివాసరావు విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటిస్తే ప్రమాదాలకు దూరంగా ఉండొచ్చని తెలి పారు. దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి ఉందని, యువతే ప్రమాదంలో ఉంటే దేశం ఎలా ముందుకు సాగుతుందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు యువత ఎంతో జాగ్రత్త వహించాలని, పిల్లలకు ఏ చిన్న ప్రమాదం సంభవించినా వారి తల్లిదండ్రుల జీవితం అగమ్యగోచరం అవుతుందని గుర్తించాల న్నారు. ఉన్నత స్థాయికి చేరుకుని తమకు భరోసాగా ఉండాల్సిన పిల్లలు ప్రమాదాల్లో గాయాలపాలై తల్లి దండ్రులకు భారం కాకూడదన్నారు. ఏవీఎన్ కళాశా లలో చదువుకున్న ఎందరో విద్యార్థులు ప్రపంచం లో అత్యున్నత స్థాయిలో ఉన్నారని, వారిని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ ఏసీపీ రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షల్లో రాణించేందుకు ప్రయత్నాలు సాగిస్తూనే ఉండాలన్నారు. ఇంటర్, డిగ్రీ చదువు తున్న సమయంలోనే వృత్తి నైపుణ్య శిక్షణ, భాషా



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న అదనపు డీసీపీ శ్రీనివాసరావు

పరిజ్ఞానం పెంపొందించుకుని ముందుకు సాగాల న్నారు. హార్బర్ సర్కిల్ ట్రాఫిక్ సీఐ జీఆర్‌కే తులసీ దాస్ మాట్లాడుతూ రోడ్లపై ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్‌పై అవగాహన కలిగి ఉండాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సింహాద్రినాయుడు మాట్లాడుతూ విద్యార్థులు చదు వుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తో పాటు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, ఇం గ్లీషు విభాగాధిపతి పైడి రజని, సురేష్‌బాబు, యేసయ్య, అప్పారావు, వినీత, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పోర్టు, సీమెన్ కుటుంబాలకు సదుపాయాలు కల్పిస్తాం



విజేతకు బహుమతి ప్రదానం చేస్తున్న కార్పొరేటర్ సాధిక్

జగదాంబ : ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యు లకు అవసరమైన సదుపాయాలు కల్పించడా నికి తన వంతు ప్రయత్నం చేస్తానని జీవీఎంసీ 39వ వార్డు కార్పొరేటర్ సాధిక్ అన్నారు. గురువారం వార్డు పరిధిలో సీమన్ ఫ్యామిలీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ మంది పోర్టు, సీమెన్ ఉద్యోగులు ఈ వార్డులో ఉన్నారని అన్నారు. వీరికి జీవీఎంసీ నుంచి స్థలం ఇప్పించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల పిల్లలకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు సాధిక్ బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

బీసీల డిమాండ్లు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రామన్నపాత్రుడు

దాబాగార్డెన్స్ : బీసీల డిమాండ్లు పరిష్కరిం చాలని అయ్యారక కార్పొరేషన్ డైరెక్టర్, బీసీ సంఘం నాయకుడు కంట్రెడ్డి రామన్నపా త్రుడు కోరారు. జాతీయ బీసీ సంక్షేమ సం ఘం, ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఢిల్లీలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో బీసీల డిమాండ్ల పరిష్కారానికి సమావేశం నిర్వహించారు.

శ్రద్ధా ఫౌండేషన్‌కు బాధితుల అప్పగింత



శ్రద్ధా ఫౌండేషన్ సభ్యులతో బాధితులు

అల్లిపురం : మానసిక వ్యాధితో బాధపడు తున్న ముగ్గురు నిరాశ్రయులను జీవీఎంసీ ఏయూటీడీ ప్రతినిధులు చినవాల్తేరు మాన సిక వైద్యశాలలో చేర్పించి చికిత్స అంద జేశారు. వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటం తో ఒడిశాకు చెందిన రామచంద్రముర్ము (60), దయాబా (55), ఉత్తరప్రదేశ్‌కు చెం దిన అమరీష్ (50)లను పూణేకు చెందిన శ్రద్ధా ఫౌండేషన్ ప్రతినిధి ఖజరత్, ప్రదీప్, సిద్ధూలకు ఏయూటీడీ, భీమ్‌నగర్ షెల్టర్ ప్రతినిధి ప్రగడ వాసు అప్పగించారు.

ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ జీవీఎం సీ కమిషనర్ ఆదేశాల మేరకు నాలుగు విడ తలుగా 55 మంది రోగులను బయటి రాష్ట్రాల్లో ఉన్న వారి కుటుంబ సభ్యులకు శ్రద్ధా ఫౌండేషన్ ద్వారా అప్పగించినట్లు తెలి పారు.

యూసీడీ పీడీపై చర్యలకు డిమాండ్

దాబాగార్డెన్స్ : యూసీడీ ప్రాజెక్ట్ డైరెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ కార్పొరే టర్ పీతల మూర్తియాదవ్ గురువారం నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారిని కలిసి వినతిపత్రం అందజేశారు. చర్యలు తీసుకోక పోతే సోమవారం నుంచి ఆమరణ నిరాహార దీక్షకు దిగనున్నట్లు ఆ వినతిలో పేర్కొన్నారు. సెంట్రల్ పార్క్ ఫుడ్‌కోర్టులో జరిగిన అవినీతి బాగోతంపై విచారణ జరపాలన్నారు. జీవీఎం సీలో అసభ్య పదజాలంతో కింది స్థాయి అధికా రులు, సిబ్బందిని వేధింపులకు గురి చేస్తున్నార ని, ఆయన అవినీతి అక్రమాలపై నెలన్నర కిం దట ఫిర్యాదు చేసినా ఎటువంటి విచారణకు ఆదేశించకపోవడం శోచనీయమన్నారు.

ఆన్‌లైన్‌లో ఓపీ చీటీల జారీతో ఇబ్బందులు

మహారాణిపేట : ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఓపీ చీటీల పంపిణీకి కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ విధానం రోగుల సహనాన్ని పరీక్షిస్తోందని, వెంటనే ఈ విధానానికి స్వస్తి పలికి పాత విధానాన్ని అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అభా యాప్ ద్వారా ఓపీ టిక్కెట్లు జారీ చేయాలన్న కేం ద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కేజీహెచ్ ఓపీ ఎదుట గురు వారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ రోగులు ఆన్‌లైన్ వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా కేజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెం ట్ డాక్టర్ జి.రాధాకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివా స్‌కుమార్ శిబిరాన్ని సందర్శించి వినతిపత్రం



కేజీహెచ్ ఓపీ విభాగం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎ.విమల, కె.సత్యనారాయణ, ఎస్.కె. రెహ్మాన్, జి.రాంబాబు, ఆర్. శ్రీనివాస రావు, పి.చంద్రశేఖర్, సి.ఎస్. క్షేత్రపాల్, అచ్యు తరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గణపతి పూజలు



ఆంథోనీనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకునికి పూజలు చేస్తున్న మన్యాల దంపతులు

అల్లిపురం : కెప్టెన్ రామారావు జంక్షన్‌లో గల సం తాన గణపతి ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా గురువారం దేవాలయం ఆవరణలో రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త ఆర్‌జీ రాజేంద్రన్, అనిత దంపతుల సహకారంతో నిర్వహించిన అన్నసమారాధన కార్య క్రమానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ జిల్లా కార్యదర్శి బొడ్డేటి ప్రసాద్, దక్షిణం జోన్ మండల అధ్యక్షుడు కర్రి నీల కంఠం పాల్గొని ప్రారంభించారు. ముందుగా ఆలయ అర్చకుడు జంధ్యాల సుధాకర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్య క్షుడు పీలా వెంకట అప్పలనాయుడు, కమిటీ ప్రతిని ధులు వాసుపల్లి నారాయణ, పంపాన గణేష్, బడే నాగరాజు, సత్యనారాయణ, బొడ్డు పోలారావు, పాకలపాటి అప్పారావు, మధు, వాసుపల్లి నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

దొండపర్తిలో..

దొండపర్తి కుప్పిలివారివీధిలో యూత్‌స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్



దొండపర్తి కుప్పిలివారి వీధిలో యూత్‌స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి

ఉత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. పర్యావరణహితంగా ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాన్ని చూసేందుకు భక్తులు తరలి వస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలు 27వ తేదీ అనుపు మహోత్సవంతో ముగుస్తాయని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

ఆంథోనీనగర్‌లో..

దాబాగార్డెన్స్: జీవీఎంసీ 29వ వార్డు ఆంథోనీనగర్ అడివమ్మ సందులో యూత్ బాయ్స్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణనాథునికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్ దంపతులు పాల్గొని స్వామికి పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు, యూత్ బాయ్స్ పాల్గొన్నారు.

పంచముఖ గణపతికి రెడ్‌ఎఫ్‌ఎం లడ్డూ

అల్లిపురం : వైజాగ్ రెడ్ ఎఫ్ఎం 93.5 నిర్వహించిన



రెడ్ ఎఫ్ఎం 93.5 భారీ లడ్డూను జీకే ఫౌండేషన్ ప్రతి నిధులకు అందజేస్తున్న మేయర్ హరివెంకటకుమారి

'బెస్ట్ గణపతి విగ్రహం' కార్యక్రమంలో నీలమ్మ వేప చెట్టు అమ్మవారి దేవస్థానం రోడ్డులో శ్రీ గణపతి నీలమాంబ యూత్ అసోసియేషన్, జీకే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంచముఖ గణపతి ఎంపికయింది. ఈ సందర్భంగా గురు వారం రెడ్ ఎఫ్ఎం ప్రతినిధులు బాబాయ్ 25 కేజీల లడ్డూను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు, సీఎంఆర్ మాడ చేతుల మీదుగా జీకే ఫౌండేషన్ చైర్మన్ భీశెట్టి గోపాలకృష్ణ, 33వ వార్డు కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి, ఫౌం డేషన్ ప్రతినిధులకు అందజేశారు.



సంతాన గణపతి ఆలయ ఆవరణలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

స్త్రీ జనోద్ధారకుడు గురజాడ అప్పారావు



గురజాడ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ సభ్యులు

అల్లిపురం : విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళా శాల ఆధ్వర్యంలో గురువారం గురజాడ అప్పారావు 160వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, జోన్–1 రీజనల్ జాయింట్ డైరె క్టర్ డాక్టర్ ఎస్.శోభారాణి ముఖ్య అతిథిగా పాల్గొని గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గుర జాడ రచనలు స్త్రీ జనోద్ధరణకు దోహదపడ్డాయ న్నారు. భాషా విప్లవం గురజాడ రచనల్లో చూడవచ్చ న్నారు. కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎన్.వి.పద్మకుమారి, ఎన్ఎస్ఎస్ యూనిట్ కో ఆర్డి నేటర్లు డాక్టర్ జె. లావణ్య, ఎస్.అనురాధ, అధ్యా పక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద సంస్థలో..

దాబాగార్డెన్స్ : గురజాడ అప్పారావు జయంతి గురు వారం పాతనగరంలోని స్వామి వివేకానంద సం



గురజాడకు ప్రభుత్వ మహిళా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శోభారాణి తదితరుల నివాళి

స్థలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్య క్షుడు సూరాడ అప్పారావు, పలువురు సభ్యులు గుర జాడ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో ఫోలిక్ యాసిడ్‌పై అవగాహన సదస్సు నిర్వహిం చారు. సదస్సులో రీసెర్చ్ అండ్ అకడమిక్ సెల్ పీఆ ర్‌జే గంగాధరం, స్టాఫ్ నర్సులు పుష్పలత, జయ లక్ష్మి పాల్గొని స్త్రీలలో ఫోలిక్ యాసిడ్ లోపించడం వల్ల, గర్భం దాల్చిన సమయంలో పిల్లలకు వచ్చే నష్టాల గురించి వివరించారు. అలాగే తలకు తీవ్ర గాయాలైతే తీసుకోవల్సిన జాగ్రత్తలపై కో ఆర్డినేటర్ అనీల్ వివరించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరిం చాలని సూచించారు. అవగాహన సదస్సులో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పా రావు, మహిళలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం



భూమిపూజ చేస్తున్న వార్డు కార్పొరేటర్ మేరీజోన్స్

దాబాగార్డెన్స్ : జీవీఎంసీ 36వ వార్డులో పలు అభివృద్ధి పనులకు ఆ వార్డు కార్పొరేటర్ మాసి పోగు మేరీజోన్స్, వార్డు అధ్యక్షుడు మాసిపోగు రాజు గురువారం భూమిపూజ చేశారు. రూ. 24 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల ఏర్పాటు, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో వార్డు సచివాలయ కన్వీనర్లు కుందేటి సుధాకర్, దనాల రాంబాబు, రమణ, రాజు, సుబ్బారావు, మహిళలు పాల్గొన్నారు.

ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం ఆధునికీకరణపై హర్షం

- ఏయూను సందర్శించిన అధికార భాషా సంఘం అధ్యక్షుడు



ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంను పరిశీలిస్తున్న విజయబాబు

ఏయూక్యాంపస్ : ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు సందర్శిం చారు. ముందుగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసా దరెడ్డితో కార్యాలయంలో సమావేశమయ్యారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, ప్రగతిని వీసీ ప్రసాదరెడ్డి ఆయనకు వివరించారు. అనంతరం ఏయూలో ఆధునీకరించిన ఓపెన్ ఎయిర్ ఆడిటోరియాన్ని సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగి, ఎందరో జాతీయ స్థాయి కళాకారులకు సైతం స్థానం కల్పిం చిన ఈ ప్రాంగణం పునరుజ్జీవనం చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఏయూ ఉద్యోగులతో కలసి దివంగత నేత వైఎస్ రాజశేఖ రరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.

మృతుడు అప్పన్న కుటుంబానికి ఆర్థిక సాయం

మహారాణిపేట : వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు సము ద్రంలో పడి మృతి చెందిన మత్స్యకారుడి కుటుంబా నికి ఏపీ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియే షన్ బాసటగా నిలిచింది. మృతుడు మారుపల్లి అప్పన్న భార్య మారిపల్లి తోటమ్మకు లక్షా 65 వేల రూపాయలను అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ ఫిషింగ్ హార్బర్ అసోసియేషన్ కార్యాలయంలో అం దజేశారు. గత నెల 22న సముద్రంలో వేట చేస్తుం డగా మారుపల్లి అప్పన్న ప్రమాదవశాత్తు సముద్రం లో పడి గల్లంతయ్యాడు. మూడు రోజుల తర్వాత అతని మృతదేహం అనకాపల్లి జిల్లా రాంబిల్లి పరిసర ప్రాంతాల్లో లభించింది. కాగా మృతుని కుటుంబా నికి నగదు అందించే కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మైలపల్లి లక్ష్మణరావు, కోశాధికారి



మృతుడు అప్పన్న భార్య తోటమ్మకు నగదు అందజేస్తున్న వాసుపల్లి జానకిరామ్

మైలపల్లి నరసింహులు, ఉపాధ్యక్షుడు గుంటు దానయ్య, పుక్కళ్ల ఈశ్వరరావు, అసోసియేషన్ నాయ కులు సురపతి రాములు, యాగ శ్రీనివాస్, బడే ఎల్లా జీ, జీకే తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సత్కారం

దాబాగార్డెన్స్ : అగ్రికల్చర్ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కర్రి సత్యనారాయణకు గౌరవ డాక్టరేట్ దక్కిన సంద ర్భాన్ని పురస్కరించుకుని శ్రీసాయి నట సమాఖ్య గురు వారం ఘనంగా సత్కరించిం ది. సమాఖ్య ప్రధాన కార్యదర్శి సత్యంనాయుడు మాట్లాడుతూ డాక్టర్ సత్యనారాయణ విజయనగరం జిల్లా బొబ్బిలి వ్యవసాయ శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వహించి రైతులకు విశేష సేవలందిం చారని కొనియాడారు. రైతే రాజు, రైతు బాగుంటే సమాజం బాగుంటుందని నమ్మే వ్యక్తి సత్యనారాయణ అని పేర్కొన్నారు. పదవీ విరమణ తర్వాత కళలు, కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. సన్మాన గ్రహీత సత్యనారాయణ మాట్లాడుతూ సన్మానాలు.. సత్కారాలు బాధ్యత పెంచుతాయన్నారు. కార్యక్ర మంలో సమాఖ్య అసోసియేట్ ప్రెసిడెంట్ కోనంరాజు, ఏయూ ప్రొఫెసర్ మాకెన నారాయణపాత్రుడు, రాజా తాతయ్య, పట్టాభి రామారావు, మహేశ్వర రావు, గంటా అప్పలనాయుడు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



సత్యనారాయణను సత్కరిస్తున్న శ్రీసాయి నట సమాఖ్య సభ్యులు

అప్పన్న సన్నిధిలో అధికార భాషా సంఘం చైర్మన్

సింహాచలం: శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వా మిని గురువారం అధికార భాషా సంఘం చైర్మన్ పి.విజయ్‌బాబు సతీ సమేతంగా ద ర్శించుకున్నా రు. ఆలయంలోని కప్పస్తం భాన్ని ఆలింగనం చేసుకున్నారు. ఆయన పేరిట అర్చకులు స్వామికి పూజలు నిర్వ హించారు. వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రసాదాన్ని ఏఈవో భ్రమరాంబ అందజే శారు.



కప్పస్తంభానికి మొక్కుకుంటున్న విజయ్‌బాబు దంపతులు